క్లుప్తంగా

సర్పంచ్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నారాయణవనం: నారాయణవనం మేజర్ పంచాయతీ సర్పంచ్ శారదమ్మ భర్త గణేషన్ (75) అనారోగ్యంతో బుధవారం వేకువ జామున మృతి చెందారు. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే ఆదిమూలం సాయంత్రం గణేషన్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, అంత్యక్రియల్లో పాల్గొన్నారు. శారదమ్మ కుటుంబాన్ని పరామర్శించి, వైఎస్సార్ సీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జెడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు సుమన్‌కుమార్, ఎంపీపీ దివాకర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సారకాయలు, జేసీఎస్ కన్వీనర్ కోనేటి బాబు, అన్నాదొరై, ఏకాంబరం, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, పార్టీ శ్రేణులు తదితరులు గణేషన్ మృతికి సంతాపం వ్యక్తం చేసి నివాళ్లు అర్పించారు.

నేడు సత్యవేడులో గడప గడపకు..

సత్యవేడు: మండల కేంద్రంలోని సచివాలయం-4 పరిధిలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో అధికారులతో కలసి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొంటారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.సుశీల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉదయం 9గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని ఆయన కోరారు.

పిచ్చాటూరులో..

పిచ్చాటూరు: పిచ్చాటూరులో గురువారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పర్యటించనున్నట్లు సీడీపీఓ శోభారాణి తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం కింద గర్భిణులకు, బాలింతలకు ఇళ్లకే పౌష్టిక ఆహార పదార్థాల పంపిణీని ఎమ్మెల్యే ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

ముమ్మరంగా సమగ్ర ఓటరు సర్వే


అనంతాపురంలో సర్వే

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని 28 గ్రామ పంచాయతీల్లో సమగ్ర ఓటరు సర్వేను ఓటర్ సర్వే ముమ్మరంగా సాగుతోంది. బుధవారం ఆర్ అనంతాపురం బీఎల్‌ఓలతో కలసి సూపర్‌వైజర్, ఆర్‌ఐ వెంకటసుబ్బయ్య ఇంటింటి సర్వేలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ బీఎల్‌ఓలు తమ పరిధిలోని ఇంటింటికీ వెళ్లి డబుల్ ఎంట్రీలు, నకిలీ ఓట్ల గుర్తింపు, 18 ఏళ్లు నిండిన వారికి ఓటు హక్కుకు దరఖాస్తు, చనిపోయిన వారి పేర్లను తొలగిస్తారన్నారు. మార్పులు, చేర్పులు సరిచేస్తారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలోని 12 డోర్ నంబర్లను సరిచేసినట్లు తెలిపారు.

రాజేష్‌కుమార్‌కు డాక్టరేట్


రాజేష్‌కుమార్

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని నీర్పాకోట గ్రామానికి చెందిన పల్లమాల రాజేష్‌కుమార్‌కు బుధవారం తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరులోని భారతీయార్ వర్సిటీ పీహెచ్‌డీని ప్రదానం చేసింది. యాన్ ఇన్నోవేటివ్ అప్రోచ్ టు ఇన్వెస్టిగేట్ వేరియస్ బీహేవియర్ బేస్ట్ ఎక్స్‌ట్రీమ్ టెస్టింగ్ టెక్నిక్స్ ఇన్ బిగ్ డేటా ఎన్విరాన్మెంట్ అంశంపై సమర్పించిన పరిశోధన వ్యాసానికి పీహెచ్‌డీ ప్రదానం చేసింది. ఆయన డాక్టరేట్ అందుకోవడంపై విజయపురం ఎంపీడీఓ ప్రసాద్, లెక్చరర్ కిషోర్ హర్షం వ్యక్తం చేశారు.

మణిపూర్ ఘటనపై నిరసన


క్రైస్తవుల నిరసన ర్యాలీ

రేణిగుంట: మణిపూర్‌లో క్రిస్టియన్లపై దాడిని నిరశిస్తూ బుధవారం రేణిగుంటలో పలు చర్చిల ఆధ్వర్యంలో క్రైస్తవులు నిరసన ర్యాలీ చేపట్టారు. పాత చెక్‌పోస్ట్ సమీపంలోని సెయింట్ లూథరన్ చర్చి నుంచి 30 చర్చిల ప్రతినిధులు రేణిగుంటలో నినాదాలు చేస్తూ శాంతియుత నిరసన ప్రదర్శన చేపట్టారు. రేణిగుంటలోని అంబేడ్కర్ విగ్రహం వద్దకు చేరుకుని దాడిని తీవ్రంగా ఖండించారు. లౌకిక రాజ్యంలో క్రిస్టియన్లపై మతపరమైన దాడులకు, హింసాత్మక ఘటనలకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉసిగొల్పుతోందని పలువురు చర్చి పెద్దలు విమర్శించారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు.

నేటి నుంచి కుంభాభిషేకం

నాగలాపురం: నాగలాపురం బ్రాహ్మణ వీధిలో వెలసిఉన్న శ్రీనాగవల్లీ సమేత నాగలింగేశ్వరస్వామి ఆలయంలో నూతన అష్టబంధన మహా కుంభాభిషేక మహోత్సవం గురువారం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9 గంటలకు మహా గణపతి, నంది బలిపీఠ ప్రతిష్ఠ అనంతరం 11 గంటలకు మహా కుంభాషేకం, నూతన విగ్రహ ఊరేగింపు ఉంటుందని పేర్కొన్నారు. తదుపరి విఘ్నేశ్వర పూజ, మృత్సంగ్రహణ, గణపతి, నవగ్రహ, లక్ష్మీ హోమాలు, పూర్ణాహుతి, దీపారాధన ప్రసాదాల పంపిణీ ఉంటుందని పేర్కొన్నారు. 4వ తేదీ ఉదయం 6 గంటలకు వివిధ హోమ కార్యక్రమాలు, మహా కుంభాభిషేకం, సాయంత్రం కల్యాణోత్సవం, స్వామి ఊరేగింపు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

దేశానికే ఆదర్శంగా సచివాలయ వ్యవస్థ

- గుత్తివారిపల్లెలో సచివాలయం, ఆర్‌బీకే, వెల్‌నెస్ సెంటర్ల ప్రారంభం
- 30 ఏళ్లు బొజ్జల చేసిందేమీ లేదు
- ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి


గుత్తివారిపల్లెలో గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి


రేణిగుంట: సూరప్పకశంలో పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

రేణిగుంట: రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగనన్న తీసుకొచ్చిన గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శనీయమని, సత్ఫలి తాలిస్తుండడంతో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుత్తివారిపల్లెలో ఆయన బుధవారం గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్ల నూతన భవనాలను ప్రారంభించారు. అంతకుముందు ఎమ్మెల్యేకు స్థానికులు మేళ, తాళాల నడుమ పూర్ణకుంభ స్వాగతం పలికారు. ప్రారంభోత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న పాదయాత్ర సమయంలో పేదల కష్టాలు, కన్నీళ్లను దగ్గరగా చూశారని, దీంతోనే అధికారంలోకి రాగానే నవరత్నాల రూపంలో అర్హులైన పేదలందరికి పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలను అందిస్తున్నారన్నారు. పాలనలో పారదర్శకతను తీసుకొచ్చే లక్ష్యంతో గ్రామ సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టారని తెలిపారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు మన రాష్ట్రం వైపు చూసే విధంగా వ్యవస్థలను బలోపేతం చేశారని పేర్కొన్నారు.

ఆస్తులను పెంచుకున్న బొజ్జల

శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని 30ఏళ్లు పాలించిన బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అభివృద్ధిని పక్కన పెట్టి ఆస్తులను పెంచుకున్నారని విమర్శించారు. తాను అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నాలుగేళ్లలోనే నియోజకవర్గంలో అభివృద్ధి చేసి చూపానన్నారు. కరోనా కష్టకాలంలో పక్క రాష్ట్రంలో దాక్కున్న బొజ్జల కుటుంబం ఎన్నికలు సమీపిస్తుండడంతో పగటివేషాలు వేస్తూ ప్రజలను మభ్యపెట్టేందుకు ఊరూరా తిరుగుతోందని, ప్రజలే స్వచ్ఛందంగా బొజ్జల 30 ఏళ్ల పాలనలో చేసిన అభివృద్ధిని గురించి చెప్పి ఓటు అడగాలని నిలదీయాలని కోరారు. స్వగ్రామం ఊరుందూరు అభివృద్ధిని కూడా మంత్రి కుటుంబం పట్టించుకోలేదన్నారు. తాను శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో తోడుంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఎవరికి ఏ అవసరం వచ్చినా శ్రీకాళహస్తిలోని పార్టీ కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు. రేణిగుంట ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు సంధ్య, సింగిల్‌విండో అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, సర్పంచ్ మంజుల, ఎంపీటీసీ సభ్యురాలు ఉమ, సర్పంచులు గంగారి రమేష్, ముద్దురాయులు, మునివెంకట్రామిరెడ్డి, శోభ, పార్టీ నాయకులు జువ్వల దయాకర్‌రెడ్డి, చెంగ్రాయుడు, చెంగ్రాయ యాదవ్, మునిరెడ్డి, లోకనాథరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ నాగసుబ్రమణ్యంరెడ్డి, రహీం, ముద్దుకృష్ణ, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలతో ప్రతి ఇంటా సంక్షేమ వెలుగులు

రేణిగుంట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీసుకొచ్చిన నవరత్న పథకాల ద్వారా నిరుపేదల ఆర్థిక పరిస్థితు మెరుగుపడుతున్నాయని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం సాయంత్రం ఆయన రేణిగుంట మండలం సూరప్పకశం, బీసీ కాలనీ, చెంగారెడ్డి పట్టెడ గ్రామాల్లో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. నవరత్న పథకాల లబ్ధిపై ఆరా తీశారు. అర్హులందరికీ రాజకీయాలకు అతీతంగా పథకాలను అందజేస్తామన్నారు. ఎవరైనా అర్హులై ఉండి సాంకేతిక కారణాల చేత పథకాల లబ్ధి అందకుంటే ఫిర్యాదులను స్వీకరించి 'ప్రజాదర్బారు' కార్యక్రమం ద్వారా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఇంట నవరత్నాలు ద్వారా వ్యక్తిగతంగా ఒక్కొక్క పేద కుటుంబానికి నాలుగేళ్లలో సగటున రూ.6లక్షలు నుంచి రూ.10 లక్షల వరకు అందడం చాలా సంతోషంగా ఉందన్నారు. జగనన్న గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మ్యానిఫెస్టోలో 98శాతం హామీలను అమలు చేశారని గుర్తు చేశారు. రేణిగుంట ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సంధ్యారాణి, వైస్ ఎంపీపీ సుజాత, జువ్వల దయాకర్‌రెడ్డి, గంగారి రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ హేమలత, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, ఎంపీటీసీ సభ్యుడు శశికిరణ్, నాయకులు యోగేశ్వరరెడ్డి, మోహన్, భాస్కర్, రాజబాబు, కృష్ణారెడ్డి, సుబ్రమణ్యం, కేశవరెడ్డి, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలతో పేదల అభ్యున్నతి


గడప గడపకులో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఆదిమూలం

వరదయ్యపాళెం: పేదింటి కష్టాలు తొలగించే దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుచూపు ఆలోచనతో నవరత్నాల పథకాలను అందుబాటులోకి తెచ్చారని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. బుధవారం వరదయ్యపాళెం మేజర్ పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. హైస్కూల్ గిరిజనకాలనీ, బజార్ వీధి, డొంక వీధి, కొత్త వీధి, ట్రంకు రోడ్డు, విజ్ఞాన నగర్ ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి 316 కుటుంబాలతో మమేకమయ్యారు. పథకాల లబ్ధిని వివరిస్తూ సంక్షేమ బావుటా బుక్‌లెట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పాదయాత్రలో పేదల కష్టాలు తెలుసుకుని సీఎం అయిన తర్వాత జగన్ మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. 98శాతం హామీలు పూర్తి చేసి, అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సంపూర్ణ ఆశీస్సులు అందించాలని ఎమ్మెల్యే కోరారు. వైఎస్సార్ సీపీ మండల పార్టీ కన్వీనర్ నాయుడు దయాకర్‌రెడ్డి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు దామోదర్‌రెడ్డి, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్‌బాబు, జెడ్పీటీసీ సభ్యుడు వెంకటేశ్వర్లు, జేసీఎస్ మండల కన్వీనర్ చిన్నా, సింగిల్ విండో చైర్మన్ హరిబాబురెడ్డి, యూత్ మండల కన్వీనర్ వినోద్ యాదవ్, సర్పంచులు జ్యోతి, దుద్దు వేణు, దేవాంగ సంఘం అధ్యక్షుడు పృథ్వీ రవి, ఎంపీడీఓ సుబ్రమణ్యం రాజు, డిప్యూటీ తహసీల్దార్ శాంతి, ఎస్‌ఐ నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఆలయ పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

సమస్యల పరిష్కారానికి చర్యలు

హైస్కూల్ గిరిజనకాలనీకి చెందిన 40 కుటుంబాల వారికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇప్పించాలని ఎమ్మెల్యేను కోరగా తక్షణమే మంజూరు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నూతనంగా కాలువల నిర్మాణం చేసి, పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలని సూచించారు.

ప్రహరీగోడ పనులకు భూమిపూజ:

ముస్లిం మైనారిటీల విన్నపం మేరకు గోవర్ధనపురంలోని ముస్లిం మైనారిటీల శ్మశాన వాటికకు రూ.4లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రహరీగోడ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. వక్ఫ్ బోర్డు డైరెక్టర్ అబ్దుల్, కార్యదర్శి లతీఫ్, కో-ఆప్షన్ సభ్యు డు సిద్దిక్, సర్పంచ్ అబ్దుల్ మజీద్, సయ్యద్ బాబు, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

భద్రకాళి అమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే

పిచ్చాటూరు: మండలంలో పులింగుంట భద్రకాళి అమ్మ జాతర బుధవారం వైభవంగా జరిగింది. ఉదయం జరిగిన అమ్మవారి ఊరేగింపులో భక్తులు కర్పూర హారతులు సమర్పించారు. మధ్యాహ్నం ఎమ్మెల్యే ఆదిమూలం అమ్మవారిని దర్శించుకున్నారు.

పౌష్టికాహార కిట్లు పంపిణీ


గర్భిణులకు కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

వరదయ్యపాళెం: పేద, మధ్య తరగతి మహిళలకు పోషకాహారం సమస్య తలెత్తకూడదన్న సంకల్పంతో జగనన్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను ఇకపై ఇళ్ల వద్దకే పంపిణీ చేసే కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం బుధవారం ఎంపీడీఓ కార్యాలయం వద్ద లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్న 774 మంది బాలింతలు, గర్భిణులకు సంపూర్ణ పోషణ కిట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఐసీడీఎస్ సీడీపీఓ దేవకుమారి, సూపర్ వైజర్లు జ్యోతి, యమున తదితరులు పాల్గొన్నారు.

ఆడికృత్తిక ఏర్పాట్ల పరిశీలన

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా విజ్ఞానగిరిపై వెలసిన కుమారస్వామి ఆలయంలో ఈనెల 5 నుంచి ఆడికృత్తిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఏర్పాట్లను బుధవారం పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడికృత్తిక ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నామన్నారు. కొండపైన, తలనీలాలు సమర్పించే వారి కోసం పుష్కరిణి వద్ద విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆడికృత్తిక రోజున కావళ్ల సమర్పించే భక్తులు, దర్శనానికి వేలాదిగా తరలి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్యూలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

తల్లిపాలు బిడ్డకు అమృతం


ఏర్పేడు : మాట్లాడుతున్న డాక్టర్ సురేష్‌బాబు

ఏర్పేడు: మండలంలోని బండారుపల్లెలో ఏర్పేడు పీహెచ్‌సీ, అంగన్‌వాడీ, ప్రజాప్రగతి ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యాధికారి సురేష్‌బాబు మాట్లాడుతూ ముర్రుపాలు బిడ్డకు శ్రేష్టమన్నారు. ఈనెల 7వ తేదీ వరకు గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజాప్రగతి ట్రస్ట్ మండల కన్వీర్ చంద్రశేఖర్, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యర్తలు పాల్గొన్నారు.

సత్యవేడు: తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటిదని సర్పంచ్ జి.శేఖర్ అన్నారు. బుధవారం ఇరుగుళం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లి పాలవారోత్సలు నిర్వహించారు. సర్పంచ్, సూపర్‌వైజర్ శిల్ప మాట్లాడుతూ తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డకు రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. బిడ్డకు ఆరు నెలల పాలు తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. అంతకు ముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు మేనక , రమ, ఎఎన్‌ఎం శ్రీజ, హెల్త్ అసిస్టెంట్ దీపిక, మహిళాపోలీస్ శంక రమ్మ, ఆశవర్కర్ భాగ్యలక్ష్మి, తల్లులు పాల్గొన్నారు.

సిపాయి భరోసా అందజేత


నిత్యావసర సరకులు అందజేస్తున్న గురవారెడ్డి

ఏర్పేడు: మండలంలోని పాతవీరాపురం గ్రామానికి చెందిన సుండి దాము కుటుంబానికి బుధవారం సిపాయి భరోసాను ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అందజేశారు. దాము (54) ఇటీవల మృతి చెందాడు. బుధవారం తిరుపతి రష్ ఆస్పత్రి అధినేత, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం తన ఆధ్వర్యంలో నడుస్తున్న సిపాయి భరోసా కింద ఏడాదికి సరిపడే 40 రకాల నిత్యావసర సరకులను వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గురవారెడ్డి చేతుల మీదుగా అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఎంపీటీసీ మాజీ సభ్యుడు చెంబేటి మునిరత్నంరెడ్డి, తిరుపతి రష్ ఆస్పత్రి మేనేజరు లక్ష్మీకాంత్, మునిశేఖర్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

భరోసా ఇచ్చిన పింఛన్ కానుక


గురవమ్మకు పెన్షన్ ఇస్తున్న వలంటీర్ రాము

నారాయణవనం: వైద్య ఖర్చులకు వైఎస్సార్ పెన్షన్ కానుక కొండంత భరోసా కల్పించిందని లబ్ధిదారురాలు గురవమ్మ పేర్కొంది. మండలంలోని ఎరికంబట్టు పంచాయతీ జంగాలపల్లెకు చెందిన గురవమ్మ అనారోగ్యంతో తిరుపతి రుయాలో చికిత్స పొందుతోంది. వైద్యం అందుతున్నప్పటికీ ఖర్చులకు నగదు లేక ఇబ్బందులు పడుతున్న తనకు వలంటీర్ రాము బుధవారం ఉదయమే ఆస్పత్రికి వచ్చి రూ 2,750 పెన్షన్ అందించాడని ఆనందం వ్యక్తం చేసింది.

మున్సిపల్ కమిషనర్‌గా రమేష్‌బాబు


రమేష్‌బాబును సత్కరించిన సిబ్బంది

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్‌గా రమేష్‌బాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న కమిషనర్ బాలాజీనాయక్ బదిలీ అయిన విషయం తెలిసిందే. రమేష్‌బాబు గతంలో ఇక్కడ కమిషనర్‌గా పని చేశారు. ఈ సందర్భంగా ఈయనను సిబ్బంది కలిసి సన్మానించారు.

గంగమ్మకు అంబళ్లు .. చెల్లాతమ్మకు పొంగళ్లు


గంగమ్మకు సమర్పించేందుకు అంబలి కుండలు తీసుకువస్తున్న మహిళలు


చెల్లాతమ్మకు పొంగళ్లు పెడుతున్న మహిళా భక్తులు

సత్యవేడు: మండలంలోని కాళమనాయుడుపేటలో బుధవారం ఉదయం మండల పూజల్లో భాగంగా గంగమ్మకు అంబళ్లు పోసి, మధ్యాహ్నం గ్రామ దేవత చెల్లాతమ్మ ఆలయ సమీపంలో పొంగళ్లు పెట్టి భక్తులు మహా నైవేద్యం సమర్పించారు. 40 రోజుల కిందట నడివీధి గంగమ్మను నూతనంగా ప్రతిష్ఠించారు. వరుసగా నలభై రోజులు అమ్మవారికి ఉదయం ,సాయంత్రం పూజలు నిర్వహించి ప్రసాదాలు పంచి పెట్టారు. బుధవారం గ్రామం నుంచి కిలోమీటరు దూరంలోని చెల్లాతమ్మ ఆలయం వరకు తప్పెట్లు మోగిస్తూ మహిళలు సమూహంగా వెళ్లి పొంగళ్లు సమర్పించి మొక్కులు తీర్చుకొన్నారు. ఉద్యోగ రీత్యా దూరప్రాంతాల్లో ఉన్న వారు స్వగ్రామానికి చేరుకుని గంగమ్మ పూజలకు హాజరు కావడంతో ఇంటింటా సందడి నెలకొంది. కాళమనాయుడుపేట, గాంధీపురం, దళితవాడ ప్రజలు ఐక్యంగా అమ్మవారి పూజలు నిర్వహించారు. గ్రామ వీధుల్లో వేపాకు తోరణాలు కట్టి విద్యుద్దీపాలంకరణలు చేశారు.

టేక్ హోమ్ రేషన్ పంపిణీ ప్రారంభం


కిట్లను పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ తొట్టంబేడు మండల ఇన్‌చార్జి పవిత్రారెడ్డి


కిట్ల పంపిణీలో బాలింతలు, గర్భిణులతో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

తొట్టంబేడు(శ్రీకాళహస్తి): తొట్టంబేడు మండలం బసవయ్యపాలెంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కింద బుధవారం టేక్ హోం రేషన్ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి బియ్యపు పవిత్రారెడ్డి ప్రారంభించారు. గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ మహిళలపై ఇంతటి అభిమానాన్ని చూపిస్తున్న ము ఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి మహిళల తరఫున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. జగనన్న ఎంతో ఆలోచనతో చేపట్టిన ఈ సదుపాయాన్ని లబ్ధిదారులు స ద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడి పాఠశాలలకు వెళ్లి పడిగాపులు కాయకుండా నేరుగా ఓ కిట్ ద్వారా 10 రకాల సరుకులు నెలకు రెండు సార్లు ఇంటికి చేర్చేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. గత టీడీపీ పాలనలో అంగన్‌వాడీ సెంటర్ల వద్ద పడికాపులు కాసేవారని, ఇప్పుడు అలా కా కుండా ఇళ్ల వద్దకే సరుకులు అందించేలా తమ ప్రభు త్వం ఏర్పాట్లు చేసిందన్నారు. టేక్ హౌమ్ రేషన్ ద్వారా బియ్యం, కందిపప్పు, కోడి గుడ్లు, అటుకులు, రాగిపిండి, పామ్‌అయిల్, పాలు, బెల్లం, వేరుశనగ చిక్కి, ఎండు ఖ ర్జూరం అందిస్తున్నట్లు వివరించారు. వైఎస్సార్ సీపీ తొ ట్టంబేడు మండల కన్వీనర్ ఉన్నం వాసుదేవనాయుడు, వైస్ ఎంపీపీ గెరటా రెడ్డి, సర్పంచ్ శంకర్, సీడీపీఓ శాంతిదుర్గ, నాయకులు శంకరయ్య, సుబ్బరామయ్య, వెంకటే ష్, పవన్, నాగేంద్ర, చింత రాజేంద్ర, వెంకటరమణారెడ్డి, సాయిబాబా నాయుడు, దీపక్ రెడ్డి, తిరుపాల్, శ్రీని వాసులు, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

రేణిగుంట: మండలంలోని సూరప్పకశం అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కింద పౌష్టికాహారాన్ని బుధవారం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అందజేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సూరప్పకశంకు విచ్చేసిన ఎమ్మెల్యే పౌష్టికాహారం అందజేశారు. సీడీపీవో కృష్ణ మంజరి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, వర్కర్లు పాల్గొన్నారు.